| కొరింథీ రెండవ పత్రిక-10వ అధ్యాయము | | 2nd Corinthians 10 |
|---|---|---|
| మీ యెదుట నున్నప్పుడు మీలో అణుకువ గలవాడనైనట్టియు, ఎదుట లేనప్పుడు మీ యెడల ధైర్యము గలవాడనైనట్టియు, పౌలను నేనే యేసుక్రీస్తు యొక్క సాత్వికమును మృదుత్వ మును బట్టి మిమ్మును వేడుకొనుచున్నాను. | 1 | Now I Paul myself beseech you by the meekness and gentleness of Christ, who in presence am **base** among you, but being absent am bold toward you: **1st Cor 2:3, Gal 4:13** |
| శరీరప్రకారము నడుచుకొనువారమని మమ్మును గూర్చి కొందరను కొను చున్నారు కారా? అట్టివారి యెడల నేను తెగించి కాఠిన్యము చూపవలెనని తలంచు కొనుచున్నాను గాని నేను వచ్చినప్పుడు అట్లు కాఠిన్యము చూపకుండునట్లు చేయుదని నేను మిమ్మును బ్రతిమాలుకొనుచున్నాను. | 2 | But I beseech you, that I may not be bold when I am present with that confidence, wherewith I think to be bold against some, which think of us as if we walked according to the flesh. |
| మేము శరీరధారులమై నడుచు కొనుచున్నను శరీర ప్రకారము యుద్ధము చేయము. | 3 | For though we walk in the flesh, we do not war after the flesh: |
| మా యుద్ధోప కరణములు శరీర సంబంధమైనవి కావు గాని, దేవుని యెదుట దుర్గములను పడద్రోయజాలినంత బలము కలవైయున్నవి. | 4 | (For the weapons of our **warfare** are not carnal, but mighty through God to the pulling down of strong holds;) **1st Cor 9:7, 2nd Tim 4:7** |
| మేము వితర్కములను దేవుని గూర్చినజ్ఞానము నడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి, ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోపడునట్లు చెరపట్టి, | 5 | Casting down imaginations, and every high thing that exalteth itself against the knowledge of God, and bringing into captivity every thought to the obedience of Christ; |
| మీరు సంపూర్ణ విధేయతను కనబరచునప్పుడు సమస్తమైన అవిధేయతకు ప్రతిదండన చేయ సిద్ధపడియున్నాము. | 6 | And having in a readiness to revenge all disobedience, when your obedience is fulfilled. |
| సంగతులను పైపైననే మీరు చూచుచున్నారు. ఎవడైనను తాను క్రీస్తు వాడనని నమ్ముకున్న యెడల అతడేలాగు క్రీస్తు వాడో అలాగే మేమును క్రీస్తు వారమని తన మనస్సులో తాను తిరిగి ఆలోచించు కొనవలెను. | 7 | Do ye look on things after the outward appearance? If any man trust to himself that he is Christ's, let him of himself think this again, that, as he is Christ's, even so are we Christ's. |
| పడద్రోయుటకు కాక మిమ్మును కట్టుటకే ప్రభువు మాకనుగ్రహించిన అధికారమును గూర్చి నేనొక వేళ కొంచెము అధికముగా అతిశయ పడినను నేను సిగ్గు పరచబడను. | 8 | For though I should boast somewhat more of our authority, which the Lord hath given us for edification, and not for your destruction, I should not be ashamed: |
| నేను వ్రాయు పత్రికలవలన మిమ్మును భయపెట్టవలెనని ఉన్నట్టు కనబడకుండా ఈ మాట చెప్పుచున్నాను. | 9 | That I may not seem as if I would terrify you by letters. |
| అతని పత్రికలు ఘనమైనవియు, బలీయమైనవి యునై యున్నవి గాని అతడు శరీర రూపమునకు బలహీనుడు. అతని ప్రసంగము కొరగానిదని యొకడు అనును. | 10 | For his letters, say they, are weighty and powerful; but his bodily presence is weak, and his speech contemptible. |
| మేమెదుట లేనప్పుడు పత్రికల ద్వారా మాటలయందెట్టివారమై యున్నామో, యెదుట ఉన్నప్పుడు క్రియయందును అట్టి వారమై యుందుమని అట్లనువాడు తలంచు కొనవలెను. | 11 | Let such an one think this, that, such as we are in word by letters when we are absent, such will we be also in deed when we are present. |
| తమ్మును తామే మెచ్చుకొను కొందరితో జతపరచు కొనుటకైనను వారితో సరిచూచుకొనుటకైనను మేము తెగింపజాలము గాని వారు తమలోనే యొకరిని బట్టి యొకరు ఎన్నిక చేసుకొని, యొకరితో నొకరు సరిచూచుకొను చున్నందున గ్రహింపు లేకయున్నారు. | 12 | For we dare not make ourselves of the number, or compare ourselves with some that commend themselves: but they measuring themselves by themselves, and comparing themselves among themselves, are not wise. |
| మేమైతే మేరకు మించి అతిశయపడము గాని, మీరున్న స్థలము వరకును రావలెనని దేవుడు మాకు కొలిచి ఇచ్చిన మేరకు లోబడియుండి అతిశయించు చున్నాము. | 13 | But we will not boast of things without our measure, but according to the measure of the rule which God hath **distributed** to us, a measure to reach even unto you. **Rom 12:6, 1st Cor 7:7, 1st Cor 12:11, Eph 4:7** |
| మేము క్రీస్తు సువార్త ప్రకటించుచు మీ వరకు వచ్చియుంటిమి గనుక మీ యొద్దకు రాని వారమైనట్టు మేము మా మేర దాటివెళ్ళుచున్న వారము కాము. | 14 | For we stretch not ourselves beyond our measure, as though we reached not unto you: for we are come as far as to you also in preaching the gospel of Christ: |
| మేము మేరకు మించి ఇతరుల ప్రయాసఫలములలో భాగస్థులమనుకొని అతిశయపడము. మీ విశ్వాసము అభివృద్ధియైన కొలది మాకనుగ్రహింపబడిన మేరలకు లోపలనే సువార్త మరి విశేషముగా వ్యాపింప జేయుచు, | 15 | Not boasting of things without our measure, that is, of other men's labours; but having hope, when your faith is increased, that we shall be enlarged by you according to our rule abundantly, |

| | | |
|---|---|---|
| మీ ఆవలి ప్రదేశములలో కూడా సువార్త ప్రకటించునట్లుగా మేము మీ మూలముగా ఘనపరచ బడుదుమని నిరీక్షించు చున్నామే గాని, మరియొకని మేరలో చేరి, సిద్ధమైయున్నవి మావియైనట్టు అతిశయింపగోరము. | 16 | To preach the gospel in the regions beyond you, and not to boast in another man's line of things made ready to our hand. |
| అతిశయించు వాడు ప్రభువునందే అతిశయింపవలెను. | 17 | **But he that glorieth, let him glory in the Lord.** Jer 9:24 |
| ప్రభువు మెచ్చుకొనువాడే యోగ్యుడు గాని, తన్ను తానే మెచ్చు కొనువాడు యోగ్యుడు కాడు. | 18 | For not he that commendeth himself is approved, but whom the Lord commendeth. |